# దేవుడు

రాధిక

'హమ్మయ్య! నిట్టూరుస్తూ తనలో తాను అనుకున్నది తలుపు చాటునుండి మామయ్య చదువుతున్న ఉత్తరాన్ని శ్రద్ధగా చెవులు రిక్కించి వింటూన్న అనూరాధ.

ఉత్తరం మడిచి పట్టుకుంటూ 'ఏమిటో అంత మునిగిపోతున్న రాచకార్యాలు తమ్ముడు గారికి, పండక్కి కూడా సెలవివ్వరులా ఉంది వాళ్లఆఫీసులో.' అన్నాడు వ్యంగ్యంగా అనూరాధ మూడో మామయ్య అయిన రాజేశ్వరరావు

చావడి అంతా పరుచుకుని ఉన్న పరివారం ఆ ఉత్తరాన్నంతా పురాణం వింటున్నంత పరిశీలనగా విని 'ఆయన' గారు పండక్కి రాలేకపోయారే అన్న అసంతృప్తి రకరకాలుగా వెలిబుచ్చుతున్నారు, 'బావాయి రావటంలేదట పండక్కి.' పిల్లలంతా ఈ వార్తను ఒకరికొకరు చెప్పుకొని తమ 'తాయిలం' ఎవరో లాక్కున్నట్టుగా పెట్టారు మొహాలు.

'అనూ! నీ మొగుడికి పండక్కి రావటానికి కూడా తీరిక చిక్కలేదట.' అనూరాధ తమ్ముడు గదిలోకి వెళ్తూ అన్నాడు. 'పోనీలే' అన్నది అనూరాధ సిగ్గుపడుతున్నట్లుగా కానీ మనసులో మాత్రం 'ఎలా వస్తారేం ఆయన ఇక్కడికి?' అనుకుంటూ, అత్తింటి వాతావరణం మనసులో మెదలగా.

'ఏదో మొదటి పండుగ కదా పెళ్లయ్యాక. ఎలాగోలా వీలు చేసుకు రాకూడదూ' అనూరాధ కేసి ఓరకంట చూస్తూ అనుకున్నది అనూ తల్లి శారదమ్మ. అల్లుడు రానందుకు కూతురు చిన్నబుచ్చుకున్నట్లుగా తోచిందామెకు.

'పోనీలేమ్మా! ఇప్పుడాయన రాకపోతే మాత్రమేం!' విసుక్కుంటున్నట్లుగా అంటూన్న అనూరాధ మాటల్ని విని అదంతా 'ఆయన' గారిమీది విసుగే ననుకుని 'అదేమిటే అలా అంటావు? అప్పుడే కోపం వచ్చేసిందీ మొగుడిమీద? చీటికీ మాటికీ ఇలా విసుక్కున్నావంటే మగవాళ్ల మనసులు విరిగిపోతాయ్. ఇక్కడిలా అనుకున్నావేమో!' కూతురి కోపానికి తనలో తాను నవ్వుకుంటూ వెళ్ళిపోయింది శారదమ్మ.

'మనసులు విరిగిపోతాయ్!' తల్లి అని వెళ్లిన మాటల్ని మెల్లగా అనుకుంది అనూరాధ!

'ఏమో ఈ పరిస్థితంతా చూస్తే ఆయన మనసు నిజంగానే విరిగిపోతుంది! ఆయన ఇక్కడికి రాకుండా ఉండటమే మంచిది! కానీ... కానీ... వచ్చే నెలలో తప్పకుండా రావాలే అప్పుడెలా? ఇబ్బందిగా ముఖంపెట్టిన ఆయన్ను చూస్తుంటే పాతాళానికి క్రుంగిపోతున్నట్లుగా ఉంటుందే తనకు? పోనీ నన్నే అక్కడికి తీసికెళ్తే? హుఁ అదేమో ఆచారం కాదట.' ఇలా ఆలోచిస్తూ కూర్చున్న అనూరాధ పెద్దత్తయ్య రాఘమ్మ పిలుపుతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చి 'వస్తున్నానత్తయ్యా!' అంటూ చావిట్లోకి వెళ్ళింది.

'అబ్బాయిగారు రావటంలేదని దిగులుగా ఉన్నావే కోడలుగారు! ఇప్పుడు రాకపోయినా మరో నెలకయినా వచ్చి నీ ఒళ్లో వాలడూ? ఇదిగో చూడు అనూ? ఈ మట్టి కొంచెం పిసికివ్వు.' పరిహాసిస్తూనే పని పురమాయించింది రాఘమ్మ.

తెచ్చిపెట్టుకున్న నవ్వుతో కలిపిస్తున్న అడుసుముందు కూర్చుంది అనూరాధ.

◆ ◆ ◆

గోడను అలుకుతూ మేనగోడలి మొహంలోని భావాల్ని గమనిస్తూన్న అనూరాధ రెండో అత్తయ్య సుశీలమ్మ 'ఎందుకత్తయ్యా నేనిచ్చేదాన్నిగా' అన్నది అనూరాధ మాటలు తడబడుతూండగా.

నిండుగా నవ్వింది సుశీలమ్మ. 'రాణీగారు రాజావారి రావటం లేదన్న దిగులుతో మతి పోగొట్టుకున్నట్లే ఉందే' అంటూ.

'ఛ ఛ! ఫో అత్తయ్యా?' సిగ్గుపడింది అనూరాధ.

'సరేలేగానీ ఆ చెయ్యి కడుక్కునివెళ్ళి తీరిగ్గా జాజిపందిరిక్రింద కూర్చుని...' సుశీలమ్మమాట పూర్తికాకుండానే పెరట్లోకి పరుగెత్తిన అనూరాధను నూతిపళ్ళెంమీద అంట్లు వేసుకుని తోముతున్న మూడో అత్తయ్య సౌభాగ్యమ్మ నవ్వుతూ స్వాగతం చెప్పింది రండి రాణీగారూ?' అంటూ.

గబ గబా వెళ్ళి అంట్ల దగ్గర కూర్చోబోతున్న అనూరాధను నివారించి 'చేతిమీద నీళ్ళుపోయనా?' అని అడుగుతూ ప్రక్కల ఉన్న చెంబుతో నీళ్ళుముంచి ఆమె చేతుమీద పోసింది.

చేతులు కడుక్కోవటం అయ్యాక 'పోనీ తోమిచ్చిస్తాలే అత్తయ్యా!' అంటూన్న అనూరాధకేసి వాత్సల్యంతో చూస్తూ 'అక్కయ్య నిన్ను జాజి పందిరి దగ్గరకెళ్ళమందిగా వెళ్ళు' అంది సౌభాగ్యమ్మ.

'ఫో అత్తయ్యా! నువ్వుకూడా అంతే.' సరాసరి బయటి వసారాలోకివెళ్ళి ఈజీ ఛెయిర్లో కూర్చున్న అనూరాధను మళ్ళీ ఆలోచనలు ముసురుకున్నాయి.

(తరువాయి 12 వ పేజి)

...న్నారా? అడుగు బయలుదేరుతున్న రైలును చూసి వేణు ఒక్క ఉదుటున సెకండ్ క్లాస్ కంపార్టుమెంటు యెక్కాడు. ఆ ట్లోనే ...కుంటూ కళ్లు వెదుకుతూ కూలబడ్డాడు. అలసిపోయిన వేణు కొన్ని నిమిషాల్లోనే నిద్రలోకి జారిపోయ్యాడు.

...యింతలో యెవరో స్పర్శ గిలిగింతలు పెడుతున్నట్లనిపించింది వేణుకు. [illegible] ఉలిక్కిపడి లేచాడు.

ఎదురుగా ... కాంతిగా మెరుస్తున్నాయి ... పోలీస్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్స్ నుంచొని ఉన్నారు. భయపడుతూనే ఆ పోలీసుల కళ్ళల్లోకి చూసి ప్రక్క బెర్తు మీదకు చూశాడు. ఆశ్చర్యం! రక్తపుమడుగులో యెవరిదో శవం.


'నేను ఆ శవం సంగతి యేమీ తెలియదని మొరపెట్టుకుంటున్నాడు' వేణు

యింతలో ఓ పోలీసు 'వీడు పాత దొంగ సార్! యింతకుముందు ఒక దొంగతనం కేసులో సంవత్సరం శిక్ష పడింది' అని అన్నాడు.

పోలీసులు వేణు చేతికి బేడీలు తగిలించారు. కోర్టులో కేసు విచారణ సాగింది.

'ఆ శవం యింతకుముందు వేణు గుమాస్తాగా పనిచేసిన సేట్ గోవిందదాస్‌ది. వేణు, ఆ సేటు తనను సంవత్సరం జైలుకు పంపాడనే పాత కక్షమీద హత్య చేశాడని, అదీకాక వేణు సెకండ్ క్లాస్‌లోనే ఆ ప్రక్క బెర్తుమీద ఉండడం కేసును దృఢపరుస్తున్నాయని పోలీసులు ఆరోపించారు. వేణు అమాయకుడుగా బోనులో నుంచున్నాడు. కోర్టు వారు వేణుకు ఏడు సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు.

కలకత్తానుండి విలువైన వజ్రాలను తీసికొని వస్తున్న సేట్ గోవిందదాస్‌ను రాజమండ్రి స్టేషన్‌కు ముందు స్టేషన్‌లో హత్యచేసి వజ్రాలు యెత్తుకుపోయిన దొంగల ముఠా ఉదంతం మాత్రం తెర వెనుకే ఉండిపోయింది.



# దేవుడు

(9 వ పేజి తరువాయి)

'ఆ మాసెక్కా వస్తారిక్కడికి?' ఈ ఒక్క ప్రశ్నే ఆమె మనసులో రకరకాల రూపాలతో కదులుతోంది.

◆ ◆ ◆

రెండు నెలల క్రితం మంగళసూత్రం ధరించిన అనూరాధ పెళ్ళినాటి మధురానుభవాలన్నిటినీ తిరిగి తలుచుకుంటూ మనసులోనే ఏదో అనుభూతిని పొందుతూంటుంది. పుస్తకం పట్టుకున్నా, పూజచేస్తున్నా, పడుకుని ఉన్నా, పని చేస్తున్నా అన్ని వేళలలోనూ పెళ్ళిలో జరిగిన సంఘటనలే ఆమెకు గుర్తు వస్తూంటే రిసాలనే మరచి పరధ్యానంలో పడిపోతూంటుంది.

ఆ వేళ... ఆయన తనను ఓడించటానికై ఎంత తహతహ పడ్డారు! బిందెలోని నీళ్ళలో బంగారం ఉంగరం, తన కాలిమట్టెని యిద్దర్నీ తియ్యమని చెప్పి 'ఎవరు గెలుస్తారో' అనుకుంటూ చుట్టూ తమ యిద్దరివైపే చూస్తూ కూర్చున్నారు అందరూ. చెయ్యిపెట్టిన వెంటనే ఉంగరమే దొరికింది తనకు. వెంటనే తీద్దామనుకునేంతలోనే ఎడమ చేతితో తన చేతిని నొక్కిపట్టేసి బిందెలోపలే తన చేతిలోని ఉంగరాన్ని లాగేసుకున్నారు!

'ఏమిటే అంత అన్యాయం?' పరిహాసంగా అంటున్నట్లుగానే నిలదీసిన తమవైపు వాళ్ళకు ఆయన చెప్పిన సమాధానం 'చేతనైతే మీ అమ్మాయినీ తియ్యమనండి' అని.

ఎంత సౌజన్యం! 'ఆయన చేతి వ్రేళ్ళతో పోటీపడి ఓడిపోయిన తన వేళ్ళను చూసుకుంటూ చాలాసేపు ఏవేవో ఊహలలో తేలిపోయిందామె.

ఫొటో తీస్తున్నారు... జాజిపువ్వుల పెర్లిన్ చీర ఆదరా బాదరాగా కట్టుకుని స్టూడియోకి వచ్చేసిందేమో పువ్వులన్నీ కుచ్చెళ్ళలోపలే ఉండిపోయాయి. ఆ విషయం తను గమనించనేలేదు. 'అదేమిటి అలా కట్టుకున్నావ్ చీర లోపలికి వెళ్ళి సరీగా కట్టుకురా?' అన్నారు? సిగ్గు ముంచుకొచ్చేసింది. తన నంతగా గమనిస్తున్నారన్న మాట ఆయన!

ఎలాగో లోపలికి వెళ్ళి చీర బాగా కట్టుకుని వచ్చి నిల్చుంది. పమిటక్రింద పడిపోయిన నెక్లెసును స్వహస్తాలతోనే పైకితీసి సర్దుతున్న ఆయన చొరవ చూస్తుంటే 'బొత్తిగా సిగ్గంటే ఏమిటో తెలియనట్లుంది ఈ మనిషికి' అనుకుంది. కానీ అలా ఆయన సర్దుతూంటే ఎంతో సంతృప్తి పడిపోయింది పమిట క్రింద ఉన్న తన హృదయం. మెడలో ఉన్న నెక్లెసును నోమాటు తడిమి చూసుకుంటూ తృప్తిగా నిట్టూర్చింది అనూరాధ.

సత్యనారాయణస్వామి వ్రతపూజ చేస్తున్నారు నూతన వధూవరులిద్దరూ. ఆధునిక ఫ్యాషన్‌లో కట్టబడ్డ ఆ మేడ అప్పుడు దేవేంద్ర భవనంలానే అనిపించింది. అనూరాధ మనసు ఒక ప్రక్క సంతోషం తోనూ, మరొక ప్రక్క ఎంతో ఆశతోనూ నిండిపోయింది. పరధ్యానంగానే భగవంతుడి పాదాలపై పుష్పాలు సమర్పిస్తోంది. 'ఏమిటా పరధ్యానం?' చెవులో అలా నవ్వుతూ అడుగుతూంటే ఉలిక్కిపడింది తను! ధ్యాస పూజపై మళ్ళించి పూర్తిగా ... జాగ్రత్తగా చేసింది. ... లేస్తుండగా తనవైపు చూసి ఆయన నవ్విన నవ్వులో ఎంతో మెప్పుదల దాగిఉన్నట్లుగా అనిపించింది!

ఈరోజు యిక్కడికి వచ్చేసరికి మళ్ళీ అదే ఆలోచన! ఆయన పక్కన కూర్చుని భోంచేస్తున్నా మనసంతా ఎక్కడో ఉండిపోయింది!

'అదేమిటి? బొత్తిగా అబ్సెంట్ మైండెడ్‌లా ఉన్నావే?' హేళనగా అంటున్న మాటలు అర్థంకాక ఒక్కసారి ఆయన మొహంలోకి చూసి చటుక్కున కళ్లు దించుకుంది.